నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
08.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
19 జూన్ 2024
పేజీలు 8

**పీఎంఏవై**

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం తొలి క్యాబినెట్ సమావేశంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం గురించి చర్చించింది. మరో 3 కోట్ల గృహాలను నిర్మించాలని నిర్ణయించింది. గడిచిన పది సంవత్సరాల్లో 4.21 కోట్ల గృహాలను ఈ పథకంలో భాగంగా నిర్మించారు.

## అంతర్జాతీయం

**ఐక్యరాజ్యసమితి**

- 2025ను క్వాంటమ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏడాదిగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఈ ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో ఘనా తీర్మానం రూపంలో ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది. జర్మన్ శాస్త్రవేత్త వెర్నర్ హైసెన్ బర్గ్ జన్మించి 2025 నాటికి 100 సంవత్సరాలు పూర్తవుతుంది. క్వాంటమ్ పరిజ్ఞానానికి ఆయనను ఆద్యుడిగా భావిస్తారు. ఇప్పటికే 2025కు సంబంధించిన సంవత్సరాలు- అంతర్జాతీయ సహకార సంవత్సరం, అంతర్జాతీయ హిమానీనదాల పరిరక్షణ సంవత్సరం.

**బ్రిక్స్ కూటమి**



- బ్రిక్స్ కూటమిలోని విదేశాంగ శాఖ మంత్రుల సమావేశం రష్యాలో నిర్వహించారు. ప్రపంచ వాణిజ్యాన్ని మరింత పెంపొందించడంతో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు కలిసికట్టుగా పనిచేయాలని ఇందులో నిర్ణయించారు. బ్రిక్స్ కూటమి విస్తరించిన తర్వాత జరిగిన తొలి విదేశాంగ మంత్రుల సమావేశం ఇది. బ్రిక్స్‌లో తాజాగా చేరిన దేశాలు ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా, ఈజిప్ట్, ఇథియోపియా. అలాగే ఈ సమావేశంలో పీఏఆర్‌వోఎస్ (పారోస్) ప్రకటనపై కూడా చర్చించారు. దీని పూర్తి రూపం- ప్రివెన్షన్ ఆఫ్ ఆర్మ్ రేస్ ఇన్ ఔటర్ స్పేస్. అంటే అంతరిక్షంలో ఆయుధాల పోటీని నిషేధించే ఒప్పందం.

**యూఎన్ఎస్‌సీ**

- ఇజ్రాయెల్-గాజాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి అమెరికా ప్రవేశపెట్టిన తీర్మానానికి ఆమోదం లభించింది. ఇందులో ప్రధానంగా మూడు అంశాలు ఇమిడి ఉన్నాయి అవి 1. హమాస్ నిర్బంధించిన అందరినీ బేషరతుగా విడిచిపెట్టడం, అలాగే ఇజ్రాయెల్ అదుపులో ఉన్న పాలస్తీనా వాసుల విడుదల, 2. గాజా పునర్నిర్మాణానికి సాయం, 3. గాజా అభివృద్ధికి దీర్ఘకాల ప్రణాళిక, గాజాను పూర్తి స్థాయిలో గతంలో లాగా నిర్మించేందుకు బహుళ సంవత్సరాల వ్యూహం.
- భద్రతా మండలికి కొత్తగా ఐదు దేశాలు ఎన్నికయ్యాయి. 2025, జనవరి 1న ఇవి తాత్కాలిక సభ్య దేశాలుగా ప్రవేశిస్తాయి. ఈ దఫా ఎన్నికయిన దేశాలు- పాకిస్థాన్, సోమాలియా, పనామా, డెన్మార్క్, గ్రీస్.

**ప్రపంచ బ్యాంక్**

- భారతదేశంలో 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా భారతదేశంలో ఏర్పడిన పంచాయతీరాజ్ వ్యవస్థలపై ప్రపంచ బ్యాంక్ అధ్యయనం చేసింది. ఈ వ్యవస్థల వల్ల సామాన్యులు, మహిళలు రాజకీయాల్లో ప్రాధాన్యాన్ని పొందారని పేర్కొంది. దాదాపు 21 రాష్ట్రాల్లో మహిళలకు రిజర్వేషన్ కూడా ఉందని పేర్కొంది. అయితే ఆ వ్యవస్థలు నిధుల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రధానంగా గ్రాంట్లపై ఆధారపడుతున్నందున ఆశించిన రీతిలో పని చేయడం లేదని వెల్లడించింది. అలాగే ఇటీవల ప్రపంచ బ్యాంక్ కంటెయినర్ పోర్ట్ పర్ఫామెన్స్ ఇండెక్స్‌ను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణం పోర్ట్ అథారిటీ 19వ స్థానంలో నిలిచింది.

**జిమెక్స్-24**



- భారత్, జపాన్ జిమెక్స్-24 పేరుతో సైనిక విన్యాసాన్ని ప్రారంభించాయి. జపాన్‌లోని యొకోసుకాలో రెండు దశల్లో జరిగాయి. అవి 1. తీర దశ, 2. సముద్ర దశ. భారత్ నుంచి ఐఎన్ఎస్ శివాలిక్, జపాన్ నుంచి గైడెడ్ క్షిపణి జేఎస్ యుగిరి విన్యాసాల్లో పాల్గొన్నాయి.

**ప్రపంచ ఆర్థిక ఫోరం**

- ప్రపంచ లింగ భేద సూచీని ప్రపంచ ఆర్థిక ఫోరం విడుదల చేసింది. ఇందులో భారత్ 129వ స్థానంలో ఉంది. తొలి నాలుగు స్థానాల్లో వరుసగా ఐస్‌లాండ్, ఫిన్లాండ్, నార్వే, న్యూజిలాండ్ ఉన్నాయి. స్వీడన్ ఐదో స్థానంలో ఉంది. దక్షిణాసియా దేశాలు తీసుకుంటే బంగ్లాదేశ్ 99, నేపాల్ 117, శ్రీలంక 122, భూటాన్ 124, మాల్దీవులు 132, పాకిస్థాన్ 145వ స్థానాల్లో ఉన్నాయి.

**యునెస్కో**

- హరిత పాఠ్యాంశ మార్గదర్శకత్వం, హరిత పాఠశాల నాణ్యత ప్రమాణాల కార్యక్రమాన్ని యునెస్కో ప్రారంభించింది. 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా కనీసంగా 50% పాఠశాలలను పర్యావరణ అనుకూలంగా మార్చాలన్నది ఈ కార్యక్రమ లక్ష్యం.

**మలావీ**

- మలావీ దేశ ఉపాధ్యక్షుడు సౌలోస్ చిలిమా విమాన ప్రమాదంలో మరణించారు. ఇటీవల ఇరాన్ అధ్యక్షుడు కూడా ఇలానే చనిపోయిన సంగతి తెలిసిందే.

**కెన్యా**

- తూర్పు ఆఫ్రికా దేశం కెన్యాలోని నైరోబీలో ఎగ్జిమ్ బ్యాంక్ తన శాఖను ప్రారంభించనుంది. భారత వాణిజ్యాన్ని పెంచే లక్ష్యంతో అక్కడ శాఖను ఏర్పాటు చేయనున్నారు. భారత్, తూర్పు ఆఫ్రికాల మధ్య వాణిజ్యం పెరిగింది. 2013లో ఇది 9.7 బిలియన్ డాలర్లు ఉండగా, 2022 నాటికి 12.9 బిలియన్ డాలర్లకు చేరింది.

**యూకే**

- 16వ శతాబ్దం నాటి తిరుమంగై ఆళ్వార్ విగ్రహాన్ని తిరిగి భారత్‌కు ఇవ్వాలని యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నిర్ణయించింది. తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఈ విగ్రహాన్ని 1967లో ఆక్స్‌ఫర్డ్‌కు చెందిన అష్మోలియన్ మ్యూజియం ఒక వేలంలో దక్కించుకుంది. ఇది అక్కడికి అక్రమంగా రవాణా అయినట్లు వార్తలు వచ్చాయి.

## రోజులు-ప్రాధాన్యం

**జూన్ 14**

- ఏటా జూన్ 14న ప్రపంచ రక్తదాతల రోజుగా నిర్వహిస్తారు. జెనీవా కేంద్రంగా పనిచేసే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ రోజును నిర్వహిస్తుంది. ఈ ఏడాది ఇతివృత్తం '20 సంవత్సరాల రక్త దానపురోజు: రక్తదాతలకు కృతజ్ఞతలు'.




**జూన్ 12**

- ఏటా జూన్ 12న బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక రోజుగా నిర్వహిస్తారు. ఈ ఏడాది ఇతివృత్తం 'మన నిబద్ధతపై కార్యాచరణ: బాల కార్మిక వ్యవస్థకు ముగింపు'.

**జూన్ 9**

- ఏటా జూన్ 9న ఇంటర్నేషనల్ ఆర్కైవ్స్ డేగా నిర్వహిస్తారు.

**జూన్ 8**

- ప్రపంచ మహా సముద్రాల రోజును ఏటా జూన్ 8న నిర్వహిస్తారు. భూమి సుస్థిరంగా ఉండేందుకు జల వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తాయి. అధికంగా జీవ వైవిధ్యాన్ని ఇవి కలిగి ఉంటాయి. వీటి సంరక్షణ ప్రాధాన్యాన్ని తెలిపేందుకు ఈ రోజును ఎంపిక చేశారు.

## జాతీయం



**రాజాజీ రాఘాటీ బయోస్పియర్**

- భారతదేశంలో తొలి ప్రైవేట్ బయోస్పియర్ ఉత్తరాఖండ్‌లో రానుంది. దీని పేరు రాజాజీ రాఘాటీ బయోస్పియర్. ప్రముఖ పర్యావరణ వేత్తలు విజయ్ దశ్మనా, జైధర్ గుప్తా దీన్ని ఏర్పాటు చేశారు.

**యూజీసీ**

- ఉన్నత విద్యలో ఏడాదికి రెండు సార్లు ప్రవేశాలు కల్పించాలని యూజీసీ నిర్ణయించింది. జనవరి-ఫిబ్రవరిలో ఒకసారి, జూలై-ఆగస్ట్ నెలల్లో మరోసారి ప్రవేశాలు కల్పించనున్నారు. ఈ నిర్ణయంతో ఉన్నత విద్య చదువుకొనే వారి సంఖ్య భారీగా పెరగనుంది.

**కార్గిల్ యుద్ధం**

- భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం 1999, మే 3 నుంచి జూలై 26 వరకు కొనసాగింది. ఈ యుద్ధంలో భారత్ విజయం సాధించింది. ఈ సంఘటన జరిగి 25 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో కార్గిల్ విజయోత్సవాన్ని మోటర్ సైకిల్ యాత్ర ద్వారా తెలియజేయనున్నారు. దేశ వ్యాప్తంగా ఈ యాత్రను సైన్యం చేపట్టింది.

**సంకలన్ యాప్**

- ఎన్‌సీఆర్‌బీ సంకలన్ ఆఫ్ క్రిమినల్ లాస్ అనే యాప్‌ను నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో అందుబాటులోకి తెచ్చింది. కొత్తగా వచ్చిన అన్ని క్రిమినల్ చట్టాలను ఈ యాప్‌లో క్రోడీకరించారు. 2024, జూలై 1 నుంచి ఈ చట్టాలు అమల్లోకి రానున్నాయి.

**సమాచార హక్కు చట్టం**

- ఎంపీ లాడ్స్ విషయంలో వ్యాఖ్యానించే హక్కు సమాచార హక్కు కమిషనర్లకు ఉండదని ఢిల్లీ హైకోర్ట్ తీర్పు చెప్పింది. అలాగే సహకార వ్యవస్థలు సమాచార హక్కు చట్టం పరిధిలోకి రావని మద్రాస్ హైకోర్ట్ తీర్పు చెప్పింది.

**కొత్త ముఖ్యమంత్రులు**

- అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఫెమా ఖండూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఒడిశా ముఖ్యమంత్రిగా మోహన్ చరణ్ మఝి, సిక్కిం ముఖ్యమంత్రిగా ప్రేమ్‌సింగ్ తమాంగ్ నియమితులయ్యారు. అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశాల్లో భారతీయ జనతా పార్టీ, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డీఏ కూటమి, సిక్కిం రాష్ట్రంలో సిక్కిం క్రాంతికారి మోర్చా విజయం సాధించాయి.

**ఈథేన్ క్రాకర్**




- భారతదేశంలోనే అతిపెద్ద ఈథేన్ క్రాకర్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాలని గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (జీఏఐఎల్) ప్రణాళిక రచించింది. సంవత్సరానికి కిలో టన్నుల సామర్థ్యం దీనికి ఉండనుంది. మధ్యప్రదేశ్‌లోని సెహోర్ జిల్లాలో అస్తా వద్ద ఇది ఏర్పాటు కానుంది. రూ.60,000 కోట్ల పెట్టుబడితో దీన్ని నిర్మించనున్నారు. దీని నిర్మాణానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం 800 హెక్టార్ల భూమిని కేటాయించనుంది.

**జమ్మూ కశ్మీర్**

- పాఠశాలల్లో జాతీయ గీతాన్ని పాడటం తప్పనిసరి చేస్తూ జమ్మూ కశ్మీర్ విద్యా మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది.

**నిజుత్ మోయినా**

- నిజుత్ మోయినా పేరుతో ఒక కొత్త పథకాన్ని అసోం రాష్ట్రంలో ప్రారంభించారు. బాల్య వివాహాలను తగ్గించడంతో పాటు బాలికలు, మహిళల అక్షరాస్యతను పెంచేందుకు ఉద్దేశించింది ఇది. పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన బాలికలు 11, 12 తరగతిలో చేరిన బాలికలకు ప్రతి నెలా రూ.1000 ఇస్తారు (ఏటా 10 నెలలు). ప్రతి నెలా 11న వారి బ్యాంక్ ఖాతాలోకి నగదు బదిలీ అవుతుంది. డిగ్రీలో చేరిన విద్యార్థినులకు ప్రతి నెలా రూ.1250 చెల్లిస్తారు. అలాగే పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థినులకు ప్రతి నెలా రూ.2500 అందుతుంది.

**పీఎం-కిసాన్**

- పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి 17వ వాయిదాను చెల్లించే వీలు కల్పిస్తూ ప్రధాన మంత్రి సంతకం చేశారు. మూడోసారి ప్రధానిగా బాధ్యత చేపట్టిన అనంతరం నరేంద్ర మోదీ తొలి సంతకం దీనిపైనే చేశారు. ఏటా రైతులకు రూ.6000 పెట్టుబడి సాయంగా కేంద్రం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్‌నిధి పేరుతో ఇస్తుంది. ఈ తరహా పథకం తొలిసారిగా తెలంగాణలో గతంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రైతుబంధు పేరుతో దీన్ని విజయవంతంగా అమలు చేశారు.

## క్రీడలు

**హాకీ**

- 2025 హాకీ జూనియర్ ప్రపంచకప్‌ను భారత్‌లో నిర్వహించాలని ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ నిర్ణయించింది. వచ్చే ఏడాది డిసెంబర్‌లో జరగనున్న ఈ పోటీలో 24 జట్లు పాల్గొంటాయి.

Time To Blow The Whistle

HOCKEY INDIA

## వార్తల్లో వ్యక్తులు

**అజిత్ దోవల్**

- జాతీయ భద్రతా సలహాదారుగా మరోదఫా అజిత్ దోవల్ నియమితులయ్యారు.

**జ్యోతి విజ్**

- ఫిక్కీ డైరెక్టర్ జనరల్‌గా జ్యోతి విజ్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె ఇదే సంస్థలో అదనపు డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. ఫిక్కీ పూర్తి రూపం- ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ.

**ఇందర్‌పాల్ సింగ్ బింద్రా**

- కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీగా ఇందర్‌పాల్ సింగ్ బింద్రా నియమితులయ్యారు.

**ఉపేంద్ర ద్వివేది**

- భారత సైనికాధ్యక్షుడిగా జూన్ 30న బాధ్యతలను ఉపేంద్ర ద్వివేది స్వీకరించనున్నారు. గతంలో ఆయన ఉత్తర సైనిక కమాండర్ డైరెక్టర్ జనరల్‌గా విధులు నిర్వహించారు. ఆయనకు సైన్యంలో 39 సంవత్సరాల అనుభవం ఉంది.





**ఫిల్‌మోన్ యంగ్**

- కామెరూన్ మాజీ ప్రధాన మంత్రి ఫిల్‌మోన్ యంగ్ ఐక్యరాజ్యసమితి 79వ సాధారణ సభకు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సమావేశం ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రారంభం కానుంది. ప్రస్తుతం 78వ సభా సమావేశం కొనసాగుతుంది. దీనికి ఫ్రాన్సిస్ నేతృత్వం వహిస్తున్నారు.

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

